ప్రీటర్మ్ బేబీస్ సమస్యలపై అవగాహన కోసమే 5కే వాక్

– అంకుర హాస్పిటల్ ఎండీ డాక్టర్ ఉన్నం కృష్ణప్రసాద్

ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణులు

ఖమ్మం సిటీ, నవంబర్ 17: నెలలు నిండక ముందే జన్మించిన నవజాత శిశువులను కాపాడుకునేందుకు, ప్రీటర్మ్ బేబీస్ ఎదుర్కొనే సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని అంకుర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉన్నం కృష్ణప్రసాద్ అన్నారు. ఆదివారం నగరంలోని లకారం ట్యాంక్‌బండ్ నుంచి అంకుర హాస్పిటల్ వరకు 5కే వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ మాసాల కంటే ముందుగా పిల్లలు భూమ్మీదకు వస్తే పలుర కాల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందన్నారు. ఇటీవల ఆధునిక వైద్యం, అన్నిరకాల రక్షణ ఏర్పాట్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ బిడ్డ జన్మకు తొమ్మిదినెలలు పూర్తి కావాలని, అప్పుడే శిశువు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. నెలలు తక్కువగా జన్మించే శిశువులను కాపాడుకోవాలనే లక్ష్యంతో అవగాహనా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. అంకుర హాస్పిటల్ హాస్పిటల్స్ బంజారాహిల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గాప్రసాద్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ యలమంచిలి నాగమణి, ఐపీఏ జిల్లా కార్యదర్శి డాక్టర్ భరత్‌కుమార్, డాక్టర్లు సాయి భార్గవ్, మోపర్తి సురేష్‌బాబు, శ్వేత, జ్యోత్స్న, రాజ్‌కుమార్, బాబూరావు, జాకీర్, ఉమ, శివకుమార్, సిందు, కల్పన, సాయిప్రసన్న, అపర్ణ, జ్యోత్స్న పాల్గొన్నారు.

నేడు టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ప్రారంభం

మాట్లాడుతున్న డాక్టర్ తోట లక్ష్మణ్‌కుమార్

ఖమ్మం సిటీ, నవంబర్ 17 : ఖమ్మ నగరంలోని వైరారోడ్‌లో ఉన్న పాత ఆరోగ్య భవనంలో టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ఆసుపత్రిని సోమవారం ప్రారంభిస్తున్నామని డాక్టర్ తోట లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఖమ్మం 48వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థోపెడిక్ వైద్య విభాగానికి సంబంధించి రింగ్ రీ కనస్ట్రక్టివ్ సర్జరీలో తనకు ప్రావీణ్యం ఉందన్నారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నాలుగు వేలకు పైగా సర్జరీలను విజయవంతంగా పూర్తిచేసిన అనుభవం తన సొంతం అన్నారు. వైద్యరంగంలో తన కంటూ ప్రత్యేక గుర్తింపును సాధించిన తర్వాతనే ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నానని వెల్లడించారు. ఉమ్మడి జిల్లాతోపాటు మహబూబాబాద్, సూర్యాపేట, కృష్ణా తదితర జిల్లాల ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. సోమవారం టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్‌ను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రాజ్యసభ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం ఎంపీ రామసాయం రఘురామరెడ్డి, ఎంపీ రేణుకాచౌదరి, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు కలిసి ప్రారంభిస్తారని చెప్పారు. తాను అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమ, బీఆర్ఎస్ నేతలు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం పాల్గొన్నారు.

కమ్మ సమారాధన వేడుకలు

వన సమారాధనలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

పెనుబల్లి, నవంబర్ 17: కమ్మ సమాజ వన సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం పెనుబల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడతూ.. సమాజ సేవకు, గ్రామాల అభివృద్ధికి కమ్మ సోదరులు ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బీఆర్ఎస్ నాయకుల సంతాపం

ఎర్రుపాలెం, నవంబర్ 17: మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన ఆలయ పూజారి చినుమూరి సతీష్‌శర్మ, అతని కుమారుడు హనీశ్వర్ కుటుంబ సభ్యులకు, మధిర సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన అంజయ్య మృతికి వారి కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ మండల నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చావా రామకృష్ణ, నాయకులు శీలం కవిత, శ్రీనివాసరెడ్డి, రామకోటయ్య, కొండేపాటి సాంబశివరావు, కిశోర్‌బాబు, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంపియన్ కరీంనగర్

ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన కరీంనగర్ జట్టు

ఖమ్మం సిటీ, నవంబర్ 17: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో మూడురోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ – 14 బాలబాలికల అథ్లెటిక్స్ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. బాలుర అథ్లెటిక్స్ చాంపియన్‌గా ఆదిలాబాద్, బాలికల విభాగంలో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచాయి. ముగింపు రోజైన ఆదివారం వెల్లడించిన తుది ఫలితాల ప్రకారం అత్యంత ప్రతిభ కనబరిచిన 16 మంది బాలురు, 14మంది బాలికలను జార్కండ్ రాష్ట్రంలోని రాంచీ పట్టణంలో జరుగనున్న జాతీయస్థాయి పోటీలకు పంపించనున్నారు. ముగింపు ఉత్సవాలకు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా యువజన, క్రీడల అధికారి టీ సునీల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతోపాటు ఖమ్మంలో మూడురోజుల పాటు జరిగిన పోటీలకు చక్కటి ఆతిథ్యంతోపాటు పోటీలను సజావుగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అవసరమైన శిక్షణను పటేల్ స్టేడియంలోనే అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నరసింహామూర్తి, వివిధ క్రీడల కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎండీ గౌస్, షఫిక్ అస్మద్, సుధాకర్, జీ సైదేశ్వరరావు, పాపారావు, రవికుమార్, సుజాత, రోజ, రాజేశ్వరి, ఆదర్శకుమార్, ఏ రామారావు పాల్గొన్నారు.

200 మీటర్ల పరుగు (బాలురు):– కే నగేష్ (ఆదిలాబాద్), కర్రి ప్రవీణ్ (నల్గొండ), ఆర్ కార్తీక్ (ఆదిలాబాద్).

200 మీటర్లు (బాలికలు):– ఎండీ సమీరా (కరీంనగర్), ఎస్ జాహ్నవి (కరీంనగర్) ఎస్ కావేరి (హైదరాబాద్).

80 మీటర్లు హార్డిల్స్(బాలురు):– ఎం సాయి చైతన్య (కరీంనగర్), ఎం మనోజ్ (హైదరాబాద్), ఎం మణికంఠ (ఆదిలాబాద్)

80 మీటర్లు హార్డిల్స్ (బాలికలు):– జీ నక్షత్ర (కరీంనగర్), ఎండీ అశ్విన్ (కరీంనగర్), సీహెచ్ జ్యోతిర్మయి (ఆదిలాబాద్)

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు (బాలురు)

రాథోడ్ కార్తీక్ (ఆదిలాబాద్), కర్రి ప్రవీణ్ (నల్గొండ), హెచ్‌కే నగేష్ (ఆదిలాబాద్), జీ బాచి (వరంగల్), కే సాయి ఆదిత్య (రంగారెడ్డి), కే జాకేష్ (ఆదిలాబాద్), కే లవ్‌లీ (వరంగల్), టీ సాత్విక్ (ఆదిలాబాద్), బీ నరేష్ (ఖమ్మం), మింటు (మహబూబ్‌నగర్), జే శ్రీకాంత్ (మెదక్), ఏ దిల్వాన్ (మహబూబ్‌నగర్), ఎం సాయిచైతన్య (కరీంనగర్) మనోజ్ (ఆదిలాబాద్) డీ లోకేష్ (ఖమ్మం).

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు(బాలికలు)

జీ నక్షత్ర (కరీంనగర్), వై శృతిహాసన్ (ఖమ్మం), ఎండీ సమీరా (కరీంనగర్), ఎం రాజేశ్వరి (కరీంనగర్), ఎంఏ వినూత్న (హైదరాబాద్), జీ దాన్యశ్రీ (మెదక్), అన్వితానంద (రంగారెడ్డి), వెన్న సహారా (ఆదిలాబాద్) కే సాయిశ్రీ (రంగారెడ్డి), ఎండీ అస్మిన్ (కరీంనగర్), శైలజా (ఆదిలాబాద్), వైష్ణవి (రంగారెడ్డి).

కేజీఎంసీలో మెడికోకు గుండు

అంగీకరించిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు
విద్యార్థి సంఘాల ఆందోళన, కళాశాల వద్ద ఉద్రిక్తత

ఖమ్మం సిటీ, నవంబర్ 17: ఖమ్మం గవర్నమెంట్ మెడికల్ కాలేజీ (కేజీఎంసీ)లో ఎంబీబీఎస్ ఫస్టియర్ విద్యార్థికి గుండు కొట్టించింది నిజమేనని తేలింది. యాంటీ ర్యాగింగ్ మెడికల్ ఆఫీసర్ అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రెహమాన్ చేసిన నిర్వాకం కాలేజీ ప్రతిష్టకు మచ్చ తెచ్చింది. స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు కథనం ప్రకారం.. ములుగు పట్టణానికి చెందిన వివేక్ అనే విద్యార్థి కేజీఎంసీలో ఇటీవల అడ్మిషన్ పొందాడు. తరగతులు ప్రారంభం కావడంతో తల వెంట్రుకలను తనకు నచ్చిన విధంగా కటింగ్ చేయించుకొని వచ్చాడు. దీంతో అదే కాలేజీలో సెకెండియర్ విద్యార్థులు కొందరు అతడిని పిలిచి కటింగ్ సరి చేసుకోవాలని సూచించారు. మెడికల్ విద్య చదువుతున్న వారు ఆదర్శంగా ఉండాలని చెప్పారు. సీనియర్ల ఆదేశాను సారం అతడు తల వెంట్రుకలను సరి చేసుకుని వచ్చాడు. కానీ సంతృప్తి చెందని యాంటీ ర్యాగింగ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెహమాన్ ఎవరికీ సమాచారం ఇవ్వకుండా తొందరపాటు చర్యకు దిగారు. ఒక ఎంబీబీఎస్ స్టూడెంట్‌ను ఎల్‌కేజీ పిల్లాడిలా పరిగణించి సెలూన్ షాపునకు తీసుకువెళ్లి గుండు కొట్టించాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇదే విషయంపై మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు ఇరువురినీ పిలిపించి ఆరా తీయగా గుండు కొట్టించిన మాట నిజమేనని అంగీకరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ చర్యలను తీవ్రంగా పరిగణించి తక్షణమే డాక్టర్‌ను హాస్టల్ బాధ్యతల నుంచి తొలగించి కళాశాలకు మార్చారు. కాగా, ఫస్టియర్ విద్యార్థిని ర్యాగింగ్ పేరుతో సీనియర్లు వేధించి గుండు కొట్టించారన్న ఆరోపణలు బయటికి పొక్కడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ సహా మరికొన్ని సంఘాల నాయకులు కేజీఎంసీ ఎదుట ఆదివారం ఆందోళనకు దిగారు. ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్ విద్యార్థులతోపాటు గుండు కొట్టించిన అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేసు నమోదు

మామిళ్లగూడెం, నవంబర్ 17: కేజీఎంసీ విద్యార్థికి గుండు కొట్టించిన ఘటనపై ఖమ్మం వన్‌టౌన్ పీఎస్‌లో ఆదివారం కేసు నమోదైంది. విద్యార్థి కొర్రా వివేక్‌రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఉదయ్‌కుమార్ తెలిపారు.

మోటర్ల దొంగల అరెస్టు

కూసుమంచి, నవంబర్ 17 : కూసుమంచి, నేలకొండపల్లి మండలాలతో పాటు ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ బావుల వద్ద ఉన్న మోటర్లను దొంగిలించడం, అందులోని కాపర్‌వైర్‌లను అమ్ముకుంటున్న ముగ్గురు వ్యక్తులను కూసుమంచి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ సంజీవ్ తెలిపారు. ఆదివారం కూసుమంచిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కూసుమంచి మండలం నాయకన్‌గూడెంకు చెందిన దానబోయిన నాగేశ్వరరావు పాత ఇనుము వ్యాపారి, సూర్యాపేట జిల్లా మోతె మండలం రాయకుంటతండాకు చెందిన భూక్యా శంకర్, మోతె మండలం గోపతండాకు చెందిన గుగులోత్ లచ్చు ముగ్గురు మోటర్ల చోరీకి పాల్పడుతూ వాటిలోని కాపర్‌వైరును హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి అమ్ముతున్నారు. జోగు యాది నుంచి పోలీసులు రూ.70 వేలు రికవరీ చేశారు. దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు కలిసి పలు ప్రాంతాల్లో విద్యుత్ మోటర్లు, కాపర్‌వైర్లు, విద్యుత్ పరికరాల్లోని కాపర్‌వైర్లు దొంగిలించడం వంటి వాటికి పాల్పడుతూ గత కొంతకాలంగా 28 మోటర్లు దొంగిలించినట్లు ముగ్గురు వ్యక్తులు ఒప్పుకున్నారని సీఐ తెలిపారు. కానిస్టేబుళ్లు శ్రీశైలం, నాగరాజు, గోపి, రాంబాబు, రమేశ్‌ను సీఐ, ఎస్సై అభినందించారు.

ప్రజాసేవలో 'రిక్రియేషన్ క్లబ్'

మధిర, నవంబర్ 17: రిక్రియేషన్ క్లబ్ ప్రజాసేవలో ముందుంటుందని డీసీసీబీ చైర్మన్, క్లబ్ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్‌ను ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా మధిర రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపం అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో కట్టా గాంధీ, కృష్ణప్రసాద్, మొండితోక జయాకర్, పుల్లారావు, సుధాకర్, మోహన్‌రావు, రమేష్, రమేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

పెనుబల్లి, నవంబర్ 17: మండలంలోని వీ.ఎం.బంజర రింగ్‌సర్కిల్‌లో గ్రీన్‌ఫీల్డ్ మట్టి టిప్పర్ లారీ ఆదివారం బీభత్సం సృష్టించింది. వీ.ఎం.బంజర రింగ్ సర్కిల్‌లో ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పెనుబల్లి ఆసుపత్రికి తరలించారు. సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పాకాలపాటి లక్ష్మీనారాయణ, భార్య నాగలక్ష్మీ వేలాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ద్విచక్ర వాహనంపై తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

గుండెపోటుతో మల్టీపర్పస్ వర్కర్ మృతి

ఎర్రుపాలెం, నవంబర్ 17: మండల పరిధిలోని భీమవరం గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ షేక్ సైదాసాహెబ్ (63) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. మృతుడికి భార్య జాన్‌బీ, కుమారులు సుభానీ, రజాలీ, కుమార్తె రజియా ఉన్నారు. అతని మృతికి అధికారులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.

రైతులను నిండా ముంచిన కాంగ్రెస్

ఎర్రుపాలెం, నవంబర్ 17: ఎన్నికల హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఒక ప్రకటనలో విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి నగదును నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేసేదన్నారు. ప్రచారపు అర్భాటాలతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు జరగకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు.

19న ప్రజాభిప్రాయ సేకరణ

మామిళ్లగూడెం, నవంబర్ 17 : బీసీ కమిషన్ ఆధ్వర్యంలో నవంబర్ 19వ తేదీన ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి కస్తాల సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు సాగుతుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు చెందిన మైనార్టీ మత గురువులు, మేధావులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, ఎన్‌జీవోలు ఇతర సంస్థలు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని పేర్కొన్నారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎర్రుపాలెం, నవంబర్ 17: మండలంలోని భీమవరం సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం సబ్‌స్టేషన్ పరిధిలోని భీమవరం, గుంటుపల్లి గోపవరం, కొత్త గోపవరం, అయ్యవారిగూడెం గ్రామాల్లో సోమవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని మామునూరు సెక్షన్ అసిసెట్ ఇంజినీర్ గణేష్ తెలిపారు.

ఎండీ మౌలాలికి ఉపాధ్యాయ స్ఫూర్తి పురస్కారం

పెనుబల్లి, నవంబర్ 17: ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం, అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్‌లో మండలంలోని పేరువంచ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఎం.డీ.మౌలాలి స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్నారు. శాతావాహన యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ యు.ఉమేష్‌కుమార్, శారద ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమలమనోహర్, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో మునీష్‌జిందాల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

బాధిత కుటుంబానికి ఎన్ఆర్ఐ చేయూత

కొణిజర్ల, నవంబర్ 17: మండల పరిధిలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, స్వాతి దంపతులకు మనీష్, మనోజ్ ఇద్దరు కుమారులు. ఆ ఇద్దరికి మెదడు సంబంధిత వ్యాధి సోకడంతో నడవలేరు, మాట్లాడలేరు. కుమారుల పరిస్థితి చూసి తట్టుకోలేక నాగేశ్వరరావుకు ఇటీవల గుండెపోటు రావడంతో బైపాస్ సర్జరీ చేశారు. దీంతో ఆ కుటుంబం గడవడం కష్టంగా మారింది. ఖమ్మం పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ మామునూరు సందీప్ విషయం తెలుసుకొని పెద్దమునగాల గ్రామానికి వచ్చి నాగేశ్వరరావు మందుల ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు అందజేశారు.

మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలి

వనసమారాధనలో మున్నూరుకాపు పెద్దలు

కొణిజర్ల, నవంబర్ 17: మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలని ఆర్‌జేసీ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో ఆదివారం మున్నూరుకాపు వనసమారాధన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌జేసీ కృష్ణ మాట్లాడుతూ.. కాపులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని, కలిసుంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. లేడిబోయిన గోపాల్‌రావు, యాసా మున్నేశ్వరరావు, గడల రామారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కట్ల రంగారావు, రోకటి సురేష్, రామివెట్టి రాంబాబు, ఎర్రి నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

బోనకల్లు, నవంబర్ 17: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం నిరంతరం పోరాటాలు చేస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే పేరుతో ప్రజలను గందరగోలానికి గురి చేస్తుందన్నారు. చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, సురేష్, సునీత, గుడ్డురి ఉమా, కేతినేని నాగేశ్వరరావు, మర్రి తిరుపతిరావు, కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో అడ్డా యూనియన్‌లో మేడికొండ విజయం

పెనుబల్లి, నవంబర్17: మండలంలోని ఖాన్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ మేడికొండ కుటుంబరావు 4వ సారి కల్లూరు, తిరువూరు ఆటో అడ్డా యూనియన్ బరిలో విజయం సాధించారు. తన ప్రత్యర్థి ఖమ్మంపాటి మల్లేశ్వరరావుపై ఈ విజయాన్ని సాధించారు. ఖమ్మంపాటి మల్లేశ్వరరావుకు 9 ఓట్లు రాగా మేడిగడ్డ కుటుంబరావుకు 49 ఓట్లు పోలయ్యాయి.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెనుబల్లి, నవంబర్ 17: మండంలోని భవన్నపాలెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామపెద్దలు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పీఏసీఎస్ భవన్నపాలెం నూతన ఇన్‌స్పెక్టర్ నాగా చెన్నారావు, గ్రామరైతులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలుచేయాలి

తిరుమలాయపాలెం, నవంబర్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుచేసే వరకు పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య అన్నారు. పిండిప్రోలు గ్రామంలో ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే పేరుతో ప్రజలను గందరగోలానికి గురి చేస్తుందన్నారు. చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, సురేష్, సునీత, గుడ్డురి ఉమా, కేతినేని నాగేశ్వరరావు, మర్రి తిరుపతిరావు, కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల వన భోజనాలు

నేలకొండపల్లి: వన భోజనాల్లో కందాల

కూసుమంచి(నేలకొండపల్లి), నవంబర్ 17 : నేలకొండపల్లిలో ఆదివారం జరిగిన అయ్యప్ప మాలధారుల వన భోజనాల్లో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, రేణుబాబు, నర్సిహారావు పాల్గొన్నారు.

కోక్యాతండాలో పరామర్శ..

కూసుమంచి మండలం కోక్యాతండాలో రాజేశ్, తేజావత్ రామోజీలను మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆయనతోపాటు పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, కార్యదర్శి ఆసీఫ్ పాషా, నాయకులు ఇంటూరి శేఖర్, మల్లీడి వెంకన్న, రామచంద్రునాయక్, మల్లయ్య, గోపి పాల్గొన్నారు.

అక్కినపల్లి కుటుంబానికి పరామర్శ

ఖమ్మం రూరల్, నవంబర్ 17: మండలంలోని పోలెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అక్కినపల్లి వెంకన్న కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కందాల పరామర్శించారు. వెంకన్న తల్లి వెంకటనర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న కందాల స్వయంగా అక్కినపల్లి వెంకన్న ఇంటికి వెళ్లి వెంకటనర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యేతోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్, నాయకులు మట్టా వెంకటేశ్వరరావు, ముత్యం క్రిష్ణారావు, బీఆర్ఎస్ సోషల